క్లుప్తంగా

బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా అందజేత



ఇందల్వాయి: ఇందల్వాయి గ్రామానికి చెందిన కల్లు గీత కార్మికుడు శంకర్‌గౌడ్ గత సంవత్సరం మేలో నల్లవెల్లి గ్రామంలో గీత వృత్తి చేస్తూ, ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుంచి పడి మృతిచెందాడు. మృతుడికి టీఎఫ్‌టీ లైసెన్సు ఉండటంతో బాధిత కుటుంబానికి ప్రభుత్వం నుంచి రూ. 5లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా మంజూరైంది. ఈ చెక్కును మృతుడి భార్య లక్ష్మికి హైదరాబాద్‌లో ఆదివారం ఎక్సైజ్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, నిజామాబాద్ డీపీఈవో మల్లారెడ్డి అందజేశారు.

కరపత్రాల ఆవిష్కరణ




నిజామాబాద్‌నాగారం: సామాజిక రచయితల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కవి, ఉపాధ్యాయుడు ప్రేమ్‌లాల్ రూపొందించిన 'జలనినాదాలు' కరపత్రాలను ఆదివారం నగరంలో సామాజిక రచయితల సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్‌లాల్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ... నేటి కాలంలో జలం ఆవశ్యకత గురించి తెలుసుకోవాలని, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని కోరారు. సంఘ నాయకులు బాబురావు, సంజీవ్‌లు తదితరులు ఉన్నారు.

ఎస్టీ బంధు ప్రకటించాలి



సుభాష్‌నగర్: రాష్ట్రంలోని గిరిజనులకు ఎస్టీ బంధు వెంటనే ప్రకటించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు సుభాష్ జాదవ్ డిమాండ్ చేశారు. నగరంలోని కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్‌ను నమ్మి గత ఎన్నికల్లో గెలిపిస్తే గిరిజనులందరినీ మోసం చేసిందని ఆరోపించారు. వెంటనే 12శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్‌కు ఈ ఎన్నికల్లో బుద్ధిచెప్పేందుకు గిరిజనులు సిద్ధమవుతున్నారని పేర్కొన్నారు.

మొబైల్ ఫోన్ అప్పగింత



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కులాస్‌పూర్‌కు చెందిన మరల భరత్ పోగొట్టుకున్న మొబైల్‌ను ఆదివారం ఎస్‌హెచ్‌ఓ మహేష్ అప్పగించారు. భరత్ తన సెల్‌ఫోన్ పడిపోయిందని ఇటీవల మోపాల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, సీఈఐఆర్ యాప్ ద్వారా గుర్తించి అప్పగించినట్లు ఎస్‌హెచ్‌ఓ తెలిపారు. టెక్ టీమ్ కానిస్టేబుల్ నరసింహ మూర్తిని ఎస్‌హెచ్‌ఓ మహేష్ అభినందించారు.

ధర్పల్లిలో..



ధర్పల్లి: ధర్పల్లి పోలీస్ స్టేషన్‌లో బసాయి శ్రీనివాస్‌కు తన సెల్ ఫోన్‌ను అందచేసినట్లు ఎస్సై వంశీకృష్ణరెడ్డి ఆదివారం తెలిపారు. కొండూర్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ తన మొబైల్‌ను ఈ నెల 14న పోగొట్టుకోగా.. సెల్ ఫోన్ పోయినట్లు 15న ఫిర్యాదు చేశాడు. దీంతో ఎస్సై సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్ ఫోన్‌ను గుర్తించి బాధితుడికి అందచేసినట్లు ఆయన తెలిపారు.

యోగా, మట్టి స్నానం



నిజామాబాద్ సిటీ: నగరంలోని సుభాష్ నగర్ స్విమ్మింగ్‌పూల్ వద్ద ఆదివారం యోగా గురువు సిద్దిరాములు ఆధ్వర్యంలో పలువురు యోగా మట్టిస్నానం నిర్వహించారు. మట్టి స్నానం ఆచరించడం వలన సమస్త చర్మవ్యాధులు, దూరం అవుతాయని, దీర్ఘకాలిక వ్యాధుల నుంచి విముక్తి అవుతారని సిద్దిరాములు తెలిపారు. ఈ కార్యక్రమాలు ప్రతి మూడవ ఆది, మంగళవారాలలో జరుగుతుందన్నారు.

గంగాస్థాన్‌లో లీకేజీల వ్యథ..!





గంగాస్థాన్‌లోని ప్రధాన రహదారిపై పైప్‌లైన్ లీకేజీతో నిలిచిన నీరు

- ప్రధాన రహదారిపై పారుతున్న పైప్‌లైన్ లీకేజీల నీరు
- పట్టించుకోని అధికారులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని గంగాస్థాన్‌లో పేరుకు తగ్గట్టుగా నీరు ఏరులై పారుతోంది. ఏళ్ల తరబడి గంగాస్థాన్‌లో పైప్‌లైన్ లీకేజీలతో రోడ్లపై నీరు పారుతున్నా అధికారులెవరూ పట్టించుకోవడం లేదు. దీంతో స్థానికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు అందించాల్సిన మంచినీరు పైప్‌లైన్ లీకేజీలతో వృథా అవుతున్న అధికారులు మరమ్మతులు చేపట్టడం లేదు.

అధ్వానంగా పరిసరాలు..

నగరంలోని గంగాస్థాన్‌లో విశాలమైన రోడ్లు, ప్రతి ఇంటిలో చెట్లతో ప్రశాంతమైన వాతావరణం కనిపిస్తుంది. అయితే ప్రధాన రోడ్డు మాత్రం అధ్వానంగా, అపరిశుభ్రంగా మారిపోయింది. కేవలం 10 అడుగుల దూరంలోనే మూడు, నాలుగు చోట్ల పైపులైన్ లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో ప్రతినిత్యం తాగునీరు వృథాగా ఏరులై పారుతుంది. ఈ నీరు రోడ్డు పక్కకు వెళ్లి కుంటల మారిపోయింది. తాజాగా రెండు రోజుల నుంచి వర్షాలు పడడంతో వర్షపునీరుతో కలిసి రోడ్డు మీదే నీరు నిల్వ ఉండటంతో పాదచారులు, వాహనాదారులు, అవస్థలు పడుతు రాకపోకలు సాగిస్తున్నారు. ప్రధాన రహదారి వద్ద పైప్‌లైన్ లీకేజీ సమస్య మున్సిపల్‌లో ఇంజనీరింగ్‌శాఖకు తెలిసినా పరిష్కారం చూపడం లేదు. రోజులు, నెలలు, ఏళ్లు గడుస్తున్నా సమస్య మరింతగా పెరుగుతునే ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.



బురదమయంగా మారిన పరిసరాలు

బీజేపీతోనే అన్ని వర్గాలకు ప్రయోజనం





20వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు.. ఖానాపూర్ గ్రామంలో..

సుభాష్‌నగర్: కేంద్రంలోని బీజేపీ పాలనలో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతోందని, అట్టడుగు వర్గాల సంక్షేమమే ధ్యేయంగా మోదీ ముందుకు సాగుతున్నారని పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, 20వ డివిజన్ కార్పొరేటర్ న్యాలం రాజు సూచించారు. నగరంలోని కంఠేశ్వర్‌లో ఆదివారం మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా న్యాలం రాజు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ ప్రచారం చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీకి పట్టం కట్టడం ఖాయమన్నారు. నాయకులు బెండ ప్రసాద్, యెండల సాగర్, నారాయణ గౌడ్, ఓం ప్రకాశ్, మహిపాల్, కిషన్, అప్పన్న, గంగాధర్, ప్రవీణ్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్‌లో..

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం ఖానాపూర్(ఒకటో డివిజన్)లో ఆదివారం బీజేపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీ జేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేష్, ధన్‌పాల్ సూర్యనారాయణ, పార్లమెంట్ కన్వీనర్ గడ్డి భూమన్నలు కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంచారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగలో వారు పాల్గొన్నారు. నాయకులు అనంత పద్మరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి అన్నం గోపీ, మల్లారం ఉపసర్పంచ్ రవి, బోజన్న, మహేష్, రాజు గాంధీనగర్, లింబాద్రి పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల సమ్మెకు సీపీఐ మద్దతు

నిజామాబాద్‌నాగారం: మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న మెరుపు సమ్మెకు సీపీఐ పూర్తిగా మద్దతు ఇస్తుందని సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ తెలిపారు. నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఆదివారం ఆయన మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభమైనా, కార్మికులకు పెండింగ్‌లో ఉన్న రూ. 8కోట్ల బకాయిలు విడుదల చేయలేదన్నారు. కొత్త మెనూ ప్రకారం రాగిసంకటి, కిచిడి ఇతర ఆహార పదార్థాలు విద్యార్థులకు అందిస్తామని ప్రభుత్వం చెబుతుందన్నారు. కానీ కార్మికుల కష్టానికి ప్రతిఫలం చెల్లించడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం చేసే సమ్మెకు పూర్తి మద్దతు ఉంటుందన్నారు. నాయకులు శివ, రాజు, రాజలింగం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

రాజద్రోహం కేసులు పెట్టడం సరికాదు

ధర్పల్లి: ప్రజాసంఘాల నాయకులపై రాజద్రోహం, ఉపా కేసులు పెట్టడం సరికాదని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఆయన మాట్లాడుతూ.. ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులపై ప్రభుత్వాలు నిర్బంధం విధించడం సరికాదన్నారు. పీవోడబ్ల్యూ అధ్యక్షురాలు సంధ్య, హరగోపాల్‌తో పాటు 152 మందిపై పెట్టిన ఉపా కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల వచ్చే ఎన్నికల్లో మోదీ ప్రభుత్వాన్ని, కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించడం తప్పదన్నారు. ఏఐకేఎంఎస్ మండలాధ్యక్షుడు ఊశన్న, ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజేశ్వర్, గంగారెడ్డి, గంగాధర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి భాస్కర్

గోసంగీలకు సంక్షేమ ఫలాలు అందించాలి



మాట్లాడుతున్న గోసంగి సంఘం నాయకులు

బోధన్: సమాజంలో అన్ని రంగాల్లో వెనుకబడి పేదరికంతో జీవనం కొనసాగిస్తున్న గోసంగిలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించి ఆదుకోవాలని గోసంగి సంఘం జిల్లా అధ్యక్షుడు గంధం రాజేశ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం నవీపేట మండల కేంద్రంలో నిర్వహించిన నవీపేట గ్రామ కమిటీ సంఘ సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోసంగీ కులస్తులకు గౌరవ ప్రదమైన నామినేటెడ్ పదవి ఇవ్వాలని, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆత్మగౌరవ భవన నిర్మాణం కోసం ఎకరం స్థలం, రూ. కోటి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత బంధు, డబుల్ బెడ్‌రూం ఇళ్ల పథకంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అనంతరం గోసంగి సంఘం నవీపేట గ్రామ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నిరుగొండ బుచ్చన్న, గోసంగీ ఉద్యోగుల సంఘం జిల్లా అ ధ్యక్షుడు లక్ష్మణ్, ప్రతినిధులు వెంకటరమణ, క్లెం గంగాధర్ కొండపల్లి గంగాధర్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని మెంట్రాజ్‌పల్లిలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ముదిరాజ్ సంఘ ప్రతినిధులు గుర్రపు శేఖర్ మాట్లాడుతూ.. ముదిరాజ్‌లను అసభ్యపదజాలంతో దూషించినందుకు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కౌశిక్‌రెడ్డి నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలన్నారు. కౌశిక్‌రెడ్డి వెంటనే ముదిరాజ్‌లకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. సంఘ సభ్యులు శేఖర్, కిషన్, ప్రశాంత్, స్వామి, కిరణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ధర్మారంలో మెగా వైద్యశిబిరం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం(బి)లో సూర్య ఆరోగ్య సంస్థ, తెలంగాణ కమ్మ సేవా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని డీఎంహెచ్‌వో డాక్టర్ సుదర్శనం హాజరై ప్రారంభించారు. శిబిరంలో సుమారు 500 మంది వచ్చి పరీక్షలు చేయించుకున్నారని తెలంగాణ కమ్మ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ గోపాలం విద్యాసాగర్ తెలిపారు. డీఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ సుదర్శనం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత మెగా హెల్త్ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వైద్యులు రచన, సందీప్‌రావు, దత్తురాజ్, కృష్ణ ఆదిత్య, అలోక్, ప్రవీణ్‌కుమార్, దీపక్ రాథోడ్, లక్ష్మణ్ గోయపాటి పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



మోపాల్(నిజామాబాద్‌రూరల్): డిచ్‌పల్లి మండలంలోని సాంపల్లి గ్రామంలో జెడ్పీ చైర్మన్ నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆదివారం సర్పంచ్ అంతరెడ్డి మోహన్‌రెడ్డితో కలిసి జెడ్పీ చైర్మన్ దాదన్నగారి విఠల్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా విఠల్‌రావు మాట్లాడుతూ.. సర్పంచ్ విజ్ఞప్తి మేరకు హైమాస్ట్ లైట్లు మంజూరు చేశామని తెలిపారు. త్వరలోనే రూ.2లక్షలు సీసీ డ్రెయినేజీకి మంజూరు చేస్తానని హామీనిచ్చారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచి మోహన్, సాంపల్లి తండా సర్పంచి జగదీష్, నాయకులు కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం



నిజామాబాద్‌నాగారం: వాసవి వనిత క్లబ్ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ యమ దయాకర్ పేర్కొన్నారు. నగరంలోని కన్యకాపరమేశ్వరాలయంలో ఆదివారం వాసవి క్లబ్ సీనియర్ సిటిజన్స్ ఆధ్వర్యంలో రెండోరోజు డాన్ టు డస్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్లబ్ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వాసవి క్లబ్ ప్రతినిధులు సుదర్శన్‌గుప్తా, రంగలక్ష్మి, రాణి, స్వప్న, గంగమణి, పుష్పా, ప్రమీల పాల్గొన్నారు.

సాగు నీటి రంగానికి కాంగ్రెస్ ప్రాధాన్యత



రామడుగు ప్రాజెక్టు వద్ద మాట్లాడుతున్న మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి

ధర్పల్లి: సాగు నీటి రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అధిక ప్రాధాన్యత ఇచ్చామని మాజీ మంత్రి సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రామడుగు ప్రాజెక్టును ఆయన ఆదివారం సందర్శించారు. ప్రాజెక్టులో నీటి నిల్వను, కాలువలను ఆ యన పరిశీలించారు. బీఆర్ఎస్ పాలనలో తొమ్మిదేళ్లుగా ప్రాజెక్టుకు, కాలువలకు ఎలాంటి మరమ్మతు లు చేయలేదని రైతులు మాజీ మంత్రితో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామడుగు ప్రాజెక్టు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించినదని, ఆయకట్టు ఎక్కువ చేయడానికి తాను మంత్రిగా ఉన్న సమయంలో నిధులు మంజూరు చేసి కట్ట ఎత్తు పెంచడం జరిగిందన్నారు. రాష్ట్రంలో, జిల్లాలో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులే తప్ప బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్తగా ఒక్క ప్రాజెక్టును నిర్మించిన దాఖలాలు లేవన్నారు. మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ భూపతిరెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నాగేష్‌రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తాహెర్‌బిన్ హందాన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్‌రెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, కిసాన్ ఖేత్ జిల్లా అధ్యక్షుడు గంగా రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు చిన్నబాలరాజు, చెలిమెల నర్సయ్య, మహేందర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

• పోలేరమ్మకు ప్రత్యేక పూజలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): డిచ్‌పల్లి మండలంలోని ధర్మారం (బి)లో ఆదివారం పోలేరమ్మ తిరుణాళ్ల సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా అమ్మవారికి సద్దుల నైవేద్యం సమర్పించారు. జులై 9న పోలేరమ్మ పొంగల్ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. అదేరోజు జాతర జరుగుతుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పోలేరమ్మ కృపకు పాత్రులు కాగలరని కమిటీ ప్రతినిధులు కోరుతున్నారు.

• ఘనంగా బోనాల పండుగ



నిజామాబాద్ సిటీ: నగరంలోని ముదిరాజ్ సంఘంలో ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని పోచమ్మగల్లి పోచమ్మ మందిరం వరకు ఊరేగింపుగా వెళ్లారు. ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మాదవ్, ప్రధాన కార్యదర్శి ఈర్ల సుధాకర్, కోశాధికారి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు రామకృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సిర్‌పూర్ గ్రామంలో..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని సిర్‌పూర్ గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ దేవతలకు బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు బోనాలను ఊరేగింపుగా ఆలయాకు తీసుకువచ్చారు. అనంతరం గ్రామ దేవతలకు సమర్పించి వర్షాలు సమృద్ధిగా కురవాలని, పాడి పంటలు పండాలని మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్ సామ ముత్యం రెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ రఘు, గ్రామ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.



ఘనంగా ఏఐఎస్‌బీ దినోత్సవం



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఇంటిగ్రేటెడ్ వసతిగృహంలో ఆదివారం ఏఐఎస్‌బీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ సభ్యులు మొక్కలు నాటారు. అనంతరం సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ.. సోషలిజం శాంతి, అభ్యుదయం భావలతో ముందుకెళ్దామన్నారు. సంఘ నాయకులు ప్రవీణ్, కిరణ్, మహేందర్, రఘు, రవి, రాజు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	60,500	వెండి (కిలో)	72,700
22 క్యారెట్స్	55,777	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు	డ్రెస్స్‌డ్	240
	(కిలోకు)	లైవ్	180
స్కిన్‌లెస్	280	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	40	60	క్యాప్సికం	40	60
బెండకాయ	25	50	గాజరుగడ్డ	30	50
బీరకాయ	40	60	పచ్చిమిర్చి	60	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
బీర్నీసుకాయ	100	130	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	40	60	గోబిగడ్డ	15	30
వంకాయ	30	50	గోబిపువ్వు	40	60
పాలకూర	30	50	బీట్‌రూట్	30	50
మెంతికూర	70	90	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	60	80	చిక్కుడుకాయ	50	70
పుదీనా	50	70			

- ఇందూరు

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్ -10.50,4.30, 1.30,10.15 అశ్విన్స్ -7.30
స్క్రీన్-2	ఆదిపురుష్(తెలుగు) -1.39,7.39
స్క్రీన్-3	ఆది పురుష్(తెలుగు)- 1.30,7.10 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ఆదిపురుష్(తెలుగు) 3డీ - 11.15,3.00 6.45,10.30
స్క్రీన్-2	-ఆదిపురుష్(తెలుగు)3డీ -10.15 2.00 5.45 9.30
స్క్రీన్-3	భీమదేవరపల్లి బ్రాంచి (తెలుగు)- 11.10,7.10 1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్ (హిందీ)-2.05,10.05 ఎలిమేట్(ఇంగ్లీష్)2డీ -4.50
స్క్రీన్-4	ఎలిమేట్(ఇంగ్లీష్)2డీ-11.00 కుట్ర(తెలుగు)-1.20 ది ఫ్లాష్(ఇంగ్లీష్)-3.45 భారీ తార ఘనా -(తెలుగు)-6.55 అశ్విన్స్(తెలుగు)-10.00
దేవి	అశ్విన్స్(తెలుగు)
నటరాజ్	1920 హర్రర్ ఆఫ్ ది హార్ట్(తెలుగు)
లలితామహల్	మను చరిత్ర
విజయ్	ఆది పురుష్ (తెలుగు)